# నూజివీడు షుగర్స్ చేతికి జే మహేశ్ షుగర్

హైదరాబాద్ - న్యూస్‌టుడే

రాష్ట్రానికి చెందిన ఎన్ఎస్ఎల్ గ్రూపు కంపెనీ అయిన ఎన్ఎస్ఎల్ షుగర్స్ మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో ఉన్న జే మహేశ్ షుగర్ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది. ఈ సంస్థకు రోజుకు 5,000 టన్నుల చెరకు క్రషింగ్ సామర్థ్యం (టీసీడీ), రోజుకు 100 కిలోలీటర్ల సామర్థ్యం కల డిస్టిలరీ, 30 మెగావాట్ల కో-జనరేషన్ పవర్ ప్లాంట్ ఉన్నాయి. మొత్తం రూ.300 కోట్లకు మించిన స్థిరాస్తులు జే మహేశ్ షుగర్‌కు ఉన్నాయి. దీని ప్రస్తుత యజమాని అయిన స్ప్రే ఇంజనీరింగ్ డివైసెస్ లిమిటెడ్ నుంచి పూర్తి వాటాను ఎన్ఎస్ఎల్ షుగర్స్ సొంతం చేసుకుంది. ఎన్ఎస్ఎల్ షుగర్స్‌కు ఇప్పటికే మన రాష్ట్రంతో పాటు కర్ణాటకలో కలిపి నాలుగు షుగర్ యూనిట్లు ఉన్నాయి. ఇప్పుడు జే మహేశ్ షుగర్‌ను కొనుగోలు చేయడంతో మహారాష్ట్రలోకి ప్రవేశించినట్లు అవుతోంది. జే మహేశ్ షుగర్స్ సాంకేతికంగా ఎన్నో ఉన్నతమైన యూనిట్ అని, ఇతర షుగర్ యూనిట్లలో రికవరీ 10 శాతం మాత్రమే కాగా, జే మహేశ్ షుగర్ మిల్లులో 11.5 శాతం రికవరీ వస్తోందని ఎన్ఎస్ఎల్ షుగర్స్ జాయింట్ ఎండీ హరి వల్లూరిపల్లి పేర్కొన్నారు. ఈ రికవరీని ఇంకా పెంచడానికి తాము కృషి చేస్తామని ఆయన వివరించారు. జే మహేశ్ షుగర్ జోన్‌లోని 108 గ్రామాల్లో పండే చెరకులో సుక్రోజ్ వాటా 15-25 శాతం ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించారు.

Eenadu Pg-8 (08-07-11)

## ఎన్ఎస్ఎల్ చేతికి

# జై మహేష్ షుగర్స్

హైదరాబాద్: ఎన్ఎస్ఎల్ షుగర్స్ మహారాష్ట్రకు చెందిన జై మహేష్ షుగర్ ఇండస్ట్రీస్‌ను టేకోవర్ చేసింది. రోజుకు 5000 టన్నుల చెరకు క్రషింగ్ సామర్థ్యం ఉన్న జై మహేష్ షుగర్ బీడ్ జిల్లాలో ఉంది. ఈ ప్లాంట్‌లో రోజుకు 100 కిలోలీటర్ల సామర్థ్యం ఉన్న డిస్టిలేషన్ ప్లాంట్, 30 మెగావాట్ల సామర్థ్యం గల కో జెనరేషన్ ప్లాంట్ ఉన్నాయి. జైమహేష్ ఆస్తుల విలువ 300 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. మొత్తం ఈక్విటీని తాము కొనుగోలు చేసినట్టు ఎన్ఎస్ఎల్ షుగర్స్ వెల్లడించింది. ఎన్ఎస్ఎల్ షుగర్స్‌కు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో నాలుగు చక్కెర ప్లాంట్లు ఉన్నాయి. జై మహేష్ షుగర్స్ కొనుగోలుతో తమ వ్యాపార క్షేత్రం మహారాష్ట్రకు కూడా విస్తరించిందని ఎన్ఎస్ఎల్ గ్రూప్ ఛైర్మన్ మండవ ప్రభాకరరావు తెలిపారు. తమ గ్రూప్ ముఖ్య వ్యాపారాల్లో చక్కెర ఒకటని ఆయన చెప్పారు. ఈ వ్యాపార విస్తరణకు లభించిన ప్రతి అవకాశాన్ని తాము వినియోగించుకుంటామని పేర్కొన్నారు.

Andhra Jyothi Pg-6 (08-07-11)

# ఎన్ఎస్ఎల్ షుగర్స్ చేతికి జే మహేశ్ చక్కెర ప్లాంటు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎన్ఎస్ఎల్ గ్రూప్ అనుబంధ విభాగమైన ఎన్ఎస్ఎల్ షుగర్స్ మహారాష్ట్రలోని జే మహేశ్ షుగర్ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది. ఇందుకోసం ₹300 కోట్లకు పైగా వెచ్చించినట్టు సమాచారం. బీడ్ జిల్లాలో ఉన్న ఈ షుగర్ కాంప్లెక్స్ చెరకు క్రషింగ్ సామర్థ్యం రోజుకు 5,000 టన్నులు. చక్కెర రంగంలో విస్తరణపై దృష్టి పెట్టామని, ఈ రంగ కంపెనీలను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు గ్రూప్ చైర్మన్ మండవ ప్రభాకరరావు తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, కర్నాటకలో కార్యకలాపాలు సాగిస్తున్నామని, జే మహేశ్ కొనుగోలుతో మహారాష్ట్రలో అడుగు పెట్టినట్టయిందని చెప్పారు. ఎన్ఎస్ఎల్ షుగర్స్ జేఎండీ హరి వల్లూరుపల్లి మాట్లాడుతూ బీడ్ ప్లాంటు సామర్థ్యాన్ని 7,000 టన్నులకు చేర్చనున్నామన్నారు. మిగిలిన 4 ప్లాంట్లను కూడా విస్తరిస్తున్నామని తెలిపారు. విస్తరణ అనంతరం కంపెనీ క్రషింగ్ సామర్థ్యం 27,000 టన్నులకు చేరుకోనుందని చెప్పారు. కాగా, ఎన్ఎస్ఎల్ షుగర్స్.... జే మహేశ్ ఆస్తుల విలువను ₹300 కోట్లుగా లెక్కగట్టింది. చండీగఢ్‌కు చెందిన స్ప్రే ఇంజనీరింగ్ డివైసెస్ నుంచి జే మహేశ్‌ను ఎన్ఎస్ఎల్ కొనుగోలు చేసింది.

Sakshi Pg-13 (08-07-11)

# మహేష్ షుగర్‌ప్లాంట్ ఎన్‌ఎస్ఎల్ వశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న ఎన్‌ఎస్ఎల్ గ్రూపులో భాగమైన ఎన్‌ఎస్ఎల్ షుగర్ మహారాష్ట్ర బీడ్ జిల్లాలోని మహేష్ షుగర్ ఇండస్ట్రీస్ వారి సమీకృత షుగర్ కాంప్లెక్స్‌ను సొంతం చేసుకుంది. ఈ షుగర్ కాంప్లెక్స్ రోజుకు 5000టన్నుల చెరకు క్రషింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుత షేర్‌హోల్డర్లు, ఛండీఘుడ్ కేంద్రంగా ఉన్న స్రే ఇంజనీరింగ్ డివైజెస్ లిమిటెడ్ వారి నుంచి 300కోట్లకు మించిన మొత్తం స్థిరాస్తులతో పాటు జే మహేష్‌లోని పూర్తి వాటాను ఎన్‌ఎస్ఎల్ షుగర్స్ సొంతం చేసుకుంది. అదనంగా రోజుకు వంద కిలోలీటర్ల డిస్టిలేషన్, 30 మెగా వాట్ల కో జనరేషన్ ప్లాంట్‌గా ఈ ప్లాంటును మార్పు చేస్తున్నట్లు ఎన్ఎస్ఎల్ గ్రూపు ఛైర్మన్ మండవ ప్రభాకరరావు తెలిపారు.

# జే మహేష్ షుగర్‌ప్లాంట్‌ను సొంతం చేసుకున్న ఎన్ఎస్ఎల్

ప్రజాశక్తి - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఎన్ఎస్ఎల్ గ్రూప్‌లో భాగమైన ఎన్ఎస్ఎల్ షుగర్స్, మహారాష్ట్ర, బీడ్ జిల్లాలోని జేమహేష్ షుగర్ ఇండస్ట్రీస్ వారి సమీకృత షుగర్ కాంప్లెక్స్‌ను సొంతం చేసుకున్నట్లు ఎన్ఎస్ఎల్ గ్రూప్ ఛైర్మన్ మండవ ప్రభాకరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎల్ కీలక కార్యకలాపాలలో చక్కెర వ్యాపారం ఒకటని, తమ గ్రూప్ విలువను ఇది ఎంతో పెంచుతోందన్నారు. ప్రస్తుతం తమ కార్యకలాపాలు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉండగా ప్రస్తుతం జేమహేష్ ప్లాంట్‌ను సొంతం చేసుకోవడంతో మహారాష్ట్రలోకీ ప్రవేశించినట్లు అవుతుందన్నారు. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీహరి వల్లూరుపల్లి మాట్లాడుతూ జేమహేష్ సాంకేతికంగా మెరుగైనది కావడంతో దాన్ని సొంతం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇతర షుగర్ మిల్లుల్లో రికవరీ శాతం పది శాతం మాత్రమే ఉండగా, ఇక్కడ మాత్రం 11.5శాతం సాధ్యమౌతోందన్నారు.

Prajasakthi
Pg-10 (08-07-11)

# NSL Sugars takes 100% stake in Maha-based Jay Mahesh Sugar

**Hyderabad:** NSL Sugars, part of the Hyderabad-based NSL Group, has acquired a 100 % stake in the 5000 tonnes of cane crushing per day capacity integrated sugar complex of Jay Mahesh Sugar Industries in Beed district of Maharashtra. NSL Sugars acquired Jay Mahesh, which has a total asset base of Rs 300 crores, from its existing shareholders – the Chandigarh-based Spray Engineering Devices Limited (SEDL), the company said on Thursday. NSL, which already has four operational plants in AP and Karnataka, plans to transform the Beed plant into a 100 kilolitres per day (KLPD) distillation and 30 MW co-generation plant. NSL chairman Mandava Prabhakar Rao said: "The acquisition marks our entry into Maharashtra and is part of our sugar team's aggressive efforts to explore new opportunities and expand the business." With the buy, the firm expects better recovery of sugar at 11.5%, as compared to 10% for the other sugar mills.

Times of India Pg-14 (08-07-11)

# NSL acquires Jay Mahesh

CR Sukumar
*Hyderabad*

NSL Sugars, part of the Hyderabad-based NSL group, on Thursday said it has acquired the integrated sugar complex of Jay Mahesh Sugar Industries located in Beed in Maharashtra with a capacity of 5,000 tonnes of cane crushing per day.

While saying that the Jay Mahesh facility has a total asset base of over Rs 300 crore, NSL Sugars, however, refused to disclose the cost of acquisition.

"The cost of acquisition not only considers the asset base but also takes into account the liabilities," said NSL Sugars joint managing director Hari Vallarupalli.

Jay Mahesh is owned by Spray Engineering Devices based out of Chandigarh.

The acquisition enables NSL Sugars, which currently has four facilities in Karnataka and Andhra Pradesh, to have presence in Maharashtra now.

Hari said the company plans to expand the sugar crushing capacity of Jay Mahesh facility to 7,000 tcd by year-end apart from transforming the plant into 100 kiloliter per day distillation and setting up a 30mw cogeneration plant. "This involves a capital expenditure of around Rs 150 crore, which will come from internal accruals," he said.

Saying that the company will continue to explore acquisition opportunities across the country, Hari said, "We haven't shortlisted any companies for acquisitions now but we will always look for companies that fit into our business strategy." NSL group chairman Mandava Prabahakar Rao said, "Our sugar team will be aggressive in exploring new opportunities and expanding the business."

Hari said the technology at Jay Mahesh was superior and allows better recovery of sugar at 11.5 per cent as compared to 10 per cent for other sugar mills in the country.

crsukumar@mydigitalfc.com

Financial Chronicle Pg-4 (08-07-11)

# NSL Buys Jay Mahesh

NSL Sugars Ltd, part of NSL Group, on Thursday said it acquired Maharashtra-based Jay Mahesh Sugar Industries, an integrated sugar complex, with a capacity of 5,000 tonnes of cane crushing per day (TCD) for an undisclosed sum. According to NSL Sugars, the company acquired the entire stake in Jay Mahesh from its existing shareholders — Spray Engineering Devices Ltd. Jay Mahesh has a total asset base of over ₹300 crore.

The New Indian Express
Pg-13 (08-07-11)